క్లుప్తంగా

నల్లమల వాసులకు జాతీయ నంది అవార్డులు



అచ్చంపేట రూరల్: పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న అచ్చంపేట ప్రాంతానికి చెందిన పోల సాయిబాబు, సునీతబాయి, శకుంతలకు ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ బంగారు నంది అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ... తమపై మరింత బాధ్యత పెరిగిందని, పేద ప్రజలకు సేవలు అందించడంతో పాటు, మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. అవార్డు గ్రహీతలను బాలాజీ, కృష్ణవేణి, హేమలత, జయానంద్ అభినందించారు.

'మళ్లీ సమ్మెకు సిద్ధం అవుదాం'

నాగర్‌కర్నూల్‌రూరల్: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో మళ్లీ సమ్మెకు సిద్ధం అవుదామని కార్మిక సంఘం నాయకుడు తుమ్మ మహేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పెరియర్ రామస్వామి జయంతి



కొల్లాపూర్ రూరల్: మండలంలోని ఎన్మన్‌బెట్లలో పెరియార్ రామస్వామి నాయకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఎస్పీ మండల అధ్యక్షుడు బాలకృష్ణ పూలమాలలు వేసి నివాళిఅర్పించారు. కార్యక్రమంలో బంకల దాస్, సలాకర్, మంచాల స్వామి, మహేష్, వంశీ, సూర్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసమే ప్రాజెక్టు ప్రారంభం



అచ్చంపేట రూరల్: అసంపూర్తిగా ఉన్న పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టును ఓట్ల కోసమే సీఎం కేసీఆర్ ప్రారంభించారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవని సతీష్‌మాదిగ ఎద్దేవ చేశారు. ఆదివారం అచ్చంపేటలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులకు అడ్డుపడిన వారు బీఆర్ఎస్‌లోనే ఉన్నారన్నారు. మాజీ మంత్రి డీకే అరుణపై ఉద్దేశ పూర్వకంగా అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో చందులాల్, శివాజీ, నరేష్, శరత్‌చంద్ర, దేవెందర్‌రెడ్డి, అఖిలేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

రేపు డీఎస్‌పీ ఆవిర్భావ సమావేశం



నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని సాయి గార్డెన్‌లో ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జ్ సాయి మహరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం సమావేశానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బొనగాల రమేశ్, భీంరాజ్, శివ, శివమహారాజ్, హరిమహారాజ్, విష్ణు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కల్వకుర్తి టౌన్: మండలంలోని మార్చాల గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన భార్యాభర్తలు నాగయ్య, పార్వతమ్మల కుటుంబాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఆదివారం ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే ఆస్పత్రికి చేరుకున్నారు. మృతుల కుటుంబానికి అండగా ఉంటానని, పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా వారి పిల్లలను ఆదుకుంటామని ఆయన వారి కుటుంబసభ్యులకు హామీఇచ్చారు.





నాగర్‌కర్నూల్‌లో బీజేపీ జిల్లా కార్యాలయంలో..



కల్వకుర్తి ఇందిరానగర్‌లో



ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో

ఘనంగా జాతీయ జెండావిష్కరణ

కందనూలు: జిల్లా వ్యాప్తంగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచనం, జాతీయ సమైక్యతా, విలీన దినోత్సవాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, నాగం జనార్దన్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ నాయకుడు నాగం శశిధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కల్వకుర్తి రూరల్: పట్టణంలో బీజేపీ కార్యాలయంలో, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.

కొల్లాపూర్: పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు హాజరయ్యారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

లింగాల: మండల పరిధిలోని రాయవరంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

వెల్దండ: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో కోట మైసమ్మ దేవాలయం ఎదుట జాతీయ జెండాను విజేందర్‌రెడ్డి ఎగురవేసి నిజాం పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అచ్చంపేట రూరల్: తెలంగాణ విముక్త అమృతోత్సవాల సందర్భంగా జెండా వందనం చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

అమ్రాబాద్: నిజాం పాలన నుంచి విముక్తి పొందిన సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణ విమోచన దినోత్సవమేనని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు.



అచ్చంపేటలో హాజరైన వివిధ సంఘాల నాయకులు

బిజినేపల్లి: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య అమృతోత్సవాలు నిర్వహించారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో నిజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సంధి జిల్లా సంయోజక్ ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మండల కేంద్రానికి చెందిన వృద్ధుడు తిక్కల బాల్‌రాంను సన్మానించారు. అదేవిధంగా పీఏసీఎస్‌లో సీఈఓ రవీందర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు.

మన్ననూర్: స్థానిక కాలపాని జైలు, ప్రస్తుత ఆర్యసమాజ్ భవనం ఎదుట ఆర్ఎస్ఎస్, విశ్వహిందు పరిషత్ వారి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు.



కొల్లాపూర్‌లో..

చారకొండ: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ తెలంగాణ విమోచన దినోత్సవంలో ఎస్ఐ సురేష్ హాజరయ్యారు. అదేవిధంగా బీజేపీ నాయకులు జాతీయజెండాను ఎగురవేశారు.



కల్వకుర్తి పీఏసీఎస్ కార్యాలయంలో



మన్ననూర్‌లో



పెంట్లవెల్లిలో..

ఘనంగా విశ్వకర్మ జయంతి



అచ్చంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు



తెలకపల్లిలో..

అచ్చంపేట రూరల్: పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి నైవేద్యం సమర్పించారు. భక్తిశ్రద్ధలతో యజ్ఞం నిర్వహించారు. జెండాను ఆవిష్కరించి అన్నదానం చేశారు.

కల్వకుర్తి: పట్టణంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు వేర్వేరుగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని సన్మానించారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ వీధి నుంచి విశ్వ భగవానుడిని ఊరేగింపుగా భాజాభజంత్రీలతో ఊరేగించారు. నెహ్రూ చౌరస్తాలో భారీ ఎత్తున ఊరేగింపులో ఖడ్గాలు వేశారు. కార్యక్రమంలో పలువురు విశ్వబ్రాహ్మణులు ఉమాపతితో పాటు గెల్వాచారీ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని విశ్వకర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, చంద్రశేఖరాచారి, రవిచారి, అభిషేక్‌చారి, యాదగిరి చారి తదితరులున్నారు.

లింగాల: మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటాన్ని పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. మురళీ, నాయకులు బ్రహ్మం, మధు, హరీష్, నిరంజన్, శంకర్, రవి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాల వేసి జెండావిష్కరణ చేశారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ మండల అధ్యక్షులు నర్సిహ్మ చారి, విశ్వకర్మలు, నాయకులు సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్య గౌడ్, మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, బాల్‌రాం గౌడ్ తదితరులు ఉన్నారు.

కోడేరు: మండల కేంద్రంలో విశ్వకర్మ, శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, నర్సయ్య, వినోద్, కిట్టు, రాజు, భాస్కర్, కల్యాణ్, గంగయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలోని స్థానిక చెన్నకేశవాలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. వీరాచారి, కృష్ణమాచారి, భాస్కరాచారి, జంగాచారి, తిరుపతాచారీ, శ్రీనివాసాచారి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కృష్ణయ్య, రామాచారి, కృష్ణమాచారి, శ్రీశైలం, ఆయా గ్రామాల సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

కోతుల తరలింపు



వెల్దండ: మండల కేంద్రంలో కోతుల బెడదతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆదివారం సర్పంచ్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బోనులో కోతులను శ్రీశైలం అడవులకు తరలించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్, నాయకులు వెంకటయ్య, నిరంజన్, ప్రసాద్, శంకర్, రంగయ్య, శ్రీను, ఆనంద్ తదితరులు ఉన్నారు.

కృష్ణా జలాలతో దేవుళ్ల విగ్రహాలకు అభిషేకం

తెలకపల్లి: నార్లాపూర్ వద్ద రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభం సందర్భంగా అక్కడి నుంచి తీసుకొచ్చిన కృష్ణాజలాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో దేవుళ్ల పాదాలకు అభిషేకం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, చక్రవర్తి, ఎంపీటీసీలు రమేష్, కృష్ణయ్య, లక్ష్మమ్మ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ బోనాలు



చారకొండ: మండలంలోని జూపల్లిలో ఆదివారం యాదవులు పెద్దమ్మతల్లి బోనాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో యాదవులు ఎనుముల రామస్వామి, వెంకటయ్య, సుల్తాన్, సాయిలు, వెంకటయ్య, శ్రీను ఉన్నారు.

పంచలోహాల గణపతి విగ్రహం



కల్వకుర్తిరూరల్: పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు శేఖరాచారి పంచలోహాలతో గణపతిని తయారు చేశాడు. వినాయక చవితి సందర్భంగా శేఖరాచారి మరోసారి తన కళను ప్రదర్శించాడు. చిన్న పంచలోహ గణపతి తీర్చిదిద్దాడు. పట్టణానికి చెందిన యశ్వంత్‌కుమార్ చాక్‌పీస్‌తో 3 గంటల వ్యవధిలో వినాయక రూపాన్ని తీర్చిదిద్దాడు. వీరి ఇద్దరిని పలువురు అభినందించారు.

మట్టి గణపతుల పంపిణీ



కల్వకుర్తిరూరల్: పట్టణంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ తనయుడు డా అఖిల్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకుందామన్నారు. కార్యక్రమంలో మధు, సూర్యప్రకాష్, మనోహర్‌రెడ్డి, గణేష్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష వరకు రుణమాఫీ చేయాలి



కల్వకుర్తిరూరల్: ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ రైతులందరికి రూ.లక్ష వరకు రుణమాఫీ చేయాలని భారతీయ కిసాన్‌సంఘ్ డివిజన్ అధ్యక్షుడు గోవర్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. సమావేశంలో అంజన్‌రెడ్డి, చంద్రయ్య, తిరుపతిరెడ్డి, రామస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

కొల్లాపూర్: పట్టణంలోని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి నివాసంలో ఎమ్మెల్యేను ఆదివారం ఉపాధ్యాయులు సన్మానించారు. కొల్లాపూర్‌కు హార్టికల్చర్ పాల్‌టెక్నిక్ కళాశాల, బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విద్యాసంస్థలను కొల్లాపూర్‌కు తీసుకురావాలని ఎమ్మెల్యేను ఉపాధ్యాయులు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పొట్లపల్లి నాగరాజు, పసుల సత్యనారాయణ, గఫూర్, శ్రీకాంత్, అర్జున్‌గౌడ్, రంగినేని శ్రీధర్, బషీర్, మేనుగొండ నారాయణయాదవ్, రబ్బానీ, ఈశ్వరయ్య, శ్రీరాం నాయక్, శంకర్‌నాయక్ తదితరులున్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీ టీచర్ల సమ్మె



జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్ల నిరవధిక సమ్మె ఏడో రోజు ఆదివారం కొనసాగింది. పెంట్లవెల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బల్మూరులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కోడేరులో కాంగ్రెస్, తెలకపల్లిలో సీఐటీయూ నాయకులు మద్దతు ప్రకటించారు.

–సాక్షి, నెట్‌వర్క్

హామీని నిలబెట్టుకోవాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని బహుజన ముక్తి పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గడ్డం విజయ్ డిమాండ్ చేశారు. పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏడు రోజులుగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని నిర్వహిస్తున్న రీలే నిరాహార దీక్షలకు విజయ్ మద్దతు తెలిపి మాట్లాడారు. నరేష్, కె దశరథం, నాగయ్య, యాకూబ్, కల్మూరి వెంకటయ్య, రాజు, రాములు, వెంకటయ్య, శ్రీను, కృష్ణయ్య పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

కందనూలు: జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులోని పలు కాలనీలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నాగర్ కర్నూలు, అచ్చంపేట కమిటీల అధ్యక్షుడు మనోహర్ మాట్లాడుతూ త్రిఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల రచించిన ప్రచారం చేస్తున్నామన్నారు. పర్వతాలు, వెంకటన్న, నిరంజన్, చంద్రకళ, స్వప్న, హంసినీ పాల్గొన్నారు.

కార్యకర్తలకే పథకాలు ఇవ్వడం సరికాదు



మన్ననూర్: దళిత, బీసీ, మైనార్టీబంధు, గృహలక్ష్మి, వంటి ప్రభుత్వ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకే ఇవ్వడం సరికాదని అమ్రాబాద్ మండల కోఆప్షన్ సభ్యుడు ఎంఏ రహీం అన్నారు. ఆదివారం మన్ననూర్‌లోని ఓం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాల ఎంపికకు గ్రామసభలు పెట్టి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇవ్వాల్సి ఉండగా ఎమ్మెల్యే చెప్పిన కార్యకర్తలనే ఎంపిక చేయడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా పార్టీలకు అతీతంగా అర్హులైన వారికే చెందే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో శివాజీ, వెంకటయ్య, రెహమాన్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

అచ్చంపేట రూరల్: మండలంలోని ఘనపూర్‌లో విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. సిద్దాపూర్ ఏఎస్ఐ నర్సింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో పెద్దమ్మ పండుగ పురస్కరించుకొని గ్రామానికి చెందిన రామస్వామి(40) విద్యుత్ స్తంభాలకు లైట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కింద పడ్డాడు. అపస్మారక స్థితికి చేరిన రామస్వామిని వెంటనే ఓ వాహనంలో నల్లగొండ జిల్లా దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. భార్య అంజనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఘనంగా ప్రధాని జన్మదినం



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని శివాజి చౌరస్తాలో ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్‌రెడ్డి, నర్సింహ, దుర్గాప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, రవిగౌడ్, దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీకాంత్ ముదిరాజు, లక్ష్మీనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వికాస్‌దివస్



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వృద్ధాశ్రమంలో ఆదివారం స్వామివివేకనంద సేవాబృందం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో వికాస్‌దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెడ్, గుడ్లు పంపిణీ చేశారు. సేవాబృందం అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేటి యువతకు ఆదర్శప్రాయుడన్నారు. కార్యక్రమంలో దుర్గాప్రతాప్, నర్సింహ, సాయిహర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం ఆధ్వర్యంలో వైద్య శిబిరం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మ్యాక్స్‌క్యూర్ ఆస్పత్రి సహకారంతో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 300 మందిని పరీక్షించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సత్తార్, కుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

విజయభేరికి తరలిన కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం తరలివెళ్లారు. పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో బయలుదేరారు. తెలంగాణ ఇచ్చిన సోనియగాంధీకి ప్రజలు కృతజ్ఞతగా ఉండాలని ఆ పార్టీ నాయకులు కోరారు.

–సాక్షి, నెట్‌వర్క్

కమ్యూనిస్టుల త్యాగాలు మరిచిపోలేం



నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న అబ్దుల్లా ఖాన్



తెలకపల్లిలో..

నాగర్‌కర్నూల్‌రూరల్: వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల త్యాగాలు మరిచిపోలేమని సీపీఎం సీనియర్ నాయకుడు అబ్దుల్లా ఖాన్ అన్నారు. ఆదివారం స్థానిక పట్టణంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటంలో 4000 వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అశోక్, నాయకులు నవీన్, శ్రీకాంత్, యాదగిరి గౌడ్, రమేశ్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: తెలంగాణ సాయుధ పోరాటం వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. ఆదివారం పట్టణంలో సీపీఎం జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శివవర్మ, తారాసింగ్, సలీమ్, బాలపీర్, కిరణ్‌కుమార్, చంద్రునాయక్ తదితరులున్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నెహ్రూ చౌరస్తా నుంచి గడ్డంపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. దివంగత లింగోజీ రావు స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు గోపాస్ లక్ష్మణ్, మండల నాయకులు విజయ్‌గౌడ్, నందిపేట భాస్కర్, గోరెటి కాశన్న, అబ్బాస్, వెంకట లక్ష్మయ్య, బాబు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.